సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 5 మే 2024 పేజీలు 11

# బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి భారీ ర్యాలీ

▶▶ పెద్ద ఎత్తున హాజరైన బిజెపి శ్రేణులు ▶▶ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా
▶▶ ఉద్యమ నాయకుడిగా అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి ▶▶ మాజీ మంత్రి ఈటల రాజేందర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅలవి హామీలనిచ్చి వాటిని అమలు చేయకుండా అతి తక్కువ సమయంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. తొండ పరుగు ఎనుగు వరకే రేవంత్ పరుగు ఈ ఎన్నికల వరకే అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ రోడ్ షో కార్యక్రమం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సచివాలయనగర్ రెడ్ వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమైన రోడ్ షో పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు, అనుచరుల మధ్య ఎన్జీఓస్‌కాలనీ, ఎస్‌కెడినగర్ చౌరస్తా మీదుగా బిఎన్‌రెడ్డినగర్ వరకు సాగింది. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గతంలో పార్లమెంట సభ్యునిగా మల్కాజ్‌గిరిని పట్టించుకోని రేవంత్‌రెడ్డి ఇపుడు ఎల్బీనగర్‌ను అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలకడం హేయమైన చర్య అన్నారు. మిగతా 2లో

## బ్లాస్టింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో బ్లాస్టింగ్ మార్గదర్శకాలపై సమన్వయ సమావేశం



మాదాపూర్,మేజర్ న్యూస్ : బ్లాస్టింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ జోయల్ డేవిస్ అన్నారు.శనివారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో జోనల్ డీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్, క్రెడాయ్ ప్రతినిధులు, బ్లాస్టింగ్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా ఎవరూ బ్లాస్టింగ్ చేయవద్దన్నారు. అన్ని నిబంధనలు పాటించాలన్నారు. వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటె అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృాఎష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, ఐపిఎస్., రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఐపిఎస్., ఎడీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లాజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్, క్రెడాయ్ ప్రతినిధులు, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అల్లాపూర్ డివిజన్, సున్నం చెరువు పార్క్ మరియు ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలువు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సబీహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, వీరా రెడ్డి, నూర్ తదితరులు పాల్గున్నారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం

-గడచిన పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న భాజపా ప్రభుత్వం - కార్నర్ మీటింగ్‌లో మధు యాష్కి గౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: కాలనీలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ అన్నారు. లింగోజిగూడ డివిజన్ కృాఎష్ణ నగర్ కాలనీలో పరిసర కాలనీ ల సంక్షేమ సంఘ సభ్యులతో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మధు యాష్ కి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. గత పది సంవత్సరాల్లో కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగించారని విమర్శించారు. మిగతా 2లో

## గత 72 గంటల్లో ఎన్నికలకు సంబంధించిన చర్యల రిపోర్టును సమర్పించాలి : జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య.





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గత 72 గంటల్లో ఎన్నికలకు సంబంధించి చేపట్టిన చర్యల వివరాలను సమర్పించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య అధికారులను సూచించారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ఐ.టి.,ఎం.సి.సి.,ఆర్.ఓ. ఆఫీస్ రిపోర్ట్స్ అధికారులతో సువిధ, ఏన్కోర్,సాక్ష్యం,సి. విజిల్,ఎం.సి.సి. ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలపై ప్రత్యేకంగా ఆమె సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 72 గంటల్లో ఎన్నికలకు సంబంధించి ఏమేమి చర్యలు తీసుకున్నారో, పూర్తి నివేదికను తనకు సమర్పించాలన్నారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైన ఉంటే 1950 ఓటర్ హెల్ప్ లైన్,టోల్ ఫ్రీ నెం.18005992999 అనే నెంబర్ లేదా నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌ద్వారా రాజకీయ పార్టీలు,ప్రజలు ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంటరి నియోజవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, లా ఆఫీసర్ చారి, జిల్లా బి.సి.సంక్షేమ అభివృద్ధి అధికారి జి. ఆశన్న,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, గీత, ఏలక్షన్ తహసిల్దార్ జహురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ డివిజన్‌లో పర్యటించి ఎన్నికల పాదయాత్రను నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా శనివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా కార్పొరేటర్లు,పార్టీ నేతలతోకల్సి కార్వాన్,జియాగూడ డివిజన్‌లోని గోపి హోటల్,పురానాపూల్ సమీపంలోని సలీమ్ హోటల్,మిట్టి షా బాగ్, ఏక్బాల్ గంజ్, బడాబండా,మీర్ నవాబ దర్గా, మాలిక్ దాన మజీద్,బ్లూ సీ హోటల్ తదితర బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి, స్థానిక ఓటర్లనుకల్సి వచ్చే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అభ్యర్థి ఎం. పి. అసదుద్దీన్ ఓవైసీకే ఓటువేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## 'ఓటింగ్ శాతం పెరగాలి' : గోపరాజు రవికుమార్



ముషీరాబాద్/ రవీం ద్రభారతి, మేజర్‌న్యూస్ ః లోక్‌సభ ఎన్ని కల్లో తెలంగాణలో ముఖ్యంగా హైద రాబాద్,సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెరగాలని శ్రీతెలుగు రాజ్యం సంస్థ అధ్యక్షులు , రిటైర్డ్ బీఎస్‌ఎన్ఎల్ ఉద్యోగి గోపరాజు రవికుమార్ పేర్కొన్నారు. నగర యువత ఓటును మురిగిపోనివ్వకుండా చైతన్యంతో ముందుకువచ్చి తమకు నచ్చినవారికి ఓటు వేసి సామాజిక బాధ్యతను పాటించాలని కోరారు. వరుస సెలవు రోజుల్లో పోలింగ్ ఉండటం ఓటింగ్‌శాతం తగ్గడానికి కారణమవుతుందన్నారు. నేతల తీర్చలేని హామీలు , నేతల విశ్వసనీయతపై ఓటర్లకు నమ్మకం లేకపోవడం ఇత్యాది కారణాలు ఓటరును పోలింగ్ బూతు దాకా తీసుకువెళ్ళేకపోతున్నాయని అన్నారు.డబ్బు,మద్యం ప్రభావాలు లేని నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగి ప్రజాస్వామ్యం గెలవాలని గోపరాజు కోరారు. ఓటరు అవగాహన కార్యక్రమాలను మరింతగా పెంచాలని ఆయన కోరారు.

## ఘనంగా నాగులూరి సాయిబాబా జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజానాయకుడు, కాంగ్రెస్ సీనియర్ శ్రీ సాయిబాబా సమేత ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు సాయిబాబా జన్మదిన వేడుకలను అభిమానుల నడుమ తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున స్థానికులు, అభిమానులు నాగులూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కుట్ల నర్సింహ్మాయాదవ్‌ను పరామర్శించిన మధు యాష్కిగౌడ్

### క్రమ శిక్షణ ఉల్లంఘిస్తే సహించేది లేదన్న యాష్కి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షనతో మెలగాలని, నాయకులు, కార్యకర్తల ఘధ్య ఏవైనా సమస్యలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకురావాలని టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి పేర్కొన్నారు. యువకుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మ యాదవ్‌ను మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న నరసింహ యాదవ్‌పై కొందరు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. క్రమ శిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనాచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు అందరు సఖ్యతతో పని చేయాలని సూచించారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి భారీ ర్యాలీ



**మొదటిపేజీ తరువాయి...** నిత్యం ప్రజల పక్షాన నిలుస్తు ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న బిజెపి కార్పోరేటర్లపై ముఖ్యమంత్రి వాఖ్యలు సమంజసం కాదన్నారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బిజెపి కార్పోరేటర్లు నిలదీస్తారన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఈటెల ఆరోపించారు. దేశాన్ని ప్రపంచ స్తాయిలో నెంబర్ వన్ స్థానంలో నిలుపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపచాలని, పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఉద్యమ నాయకుడిగా నిత్యం ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తనను ఆశీర్వదించి గెలిపించాలని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పోరేటర్లు వంగ మధుసూదన్, క ళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, పవన్‌కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, నాయకులు కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం



**మొదటిపేజీ తరువాయి...** మత రాజకీయాలతో అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపి పార్టీకి ఓటర్లు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ లో కార్యకర్తలు కరువయ్యారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈ ప్రాంతానికి అందరికీ తెలుసునని గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్గా పని చేయడంతో పాటు పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ఎల్బీనగర్ నియోజకవర్గం లో అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, మాలరావు షాలిని,,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ,రాజేశ్వరి, వసంత, ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్, రోహిత్, నరేందర్,జూపల్లి ప్రవీణ్ కుమార్, నరే శ్రీనివాస్ కురుమ, ప్రవీణ్ రెడ్డి ,శ్రీధర్ గౌడ్, అమీర్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.. చీర్యాల లక్ష్మీ నృాఎసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారవు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్వాగతం పలికారు. నాలుగు రోజులు చీర్యాల లక్ష్మీ నృాఎసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం, కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలోని ఆయూష్ క్లినిక్స్-పాలి క్లినిక్స్-ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : డా.జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ జిల్లాలోని ఆయూష్ క్లినిక్స్,పాలీ క్లినిక్స్,ఆసుపత్రులు తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి తెలిపారు. అల్లోపతి ఆసుపత్రులు,క్లినిక్స్ అండ్ పాలీ క్లినిక్స్ మాదిరిగా ఆయూష్ క్లినిక్స్ పాలి క్లినిక్స్ ఆసుపత్రులు తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం.64,తేది 14/6/2020 తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్క్యూలర్ ప్రకారం ఆయుర్వేద,సిద్ధ,యోగా,యునాని,హోమియో(ఆయూష్)సెంటర్లలో ప్రాక్టిసు చేసే వైద్యులు తమ సర్టిఫికేట్లను తెలంగాణ ప్రభుత్వ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత ప్రాక్టీసు చేయడానికి అనుమతికోసం జిల్లా కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కోసం ఆప్లికేషన చేసుకోవాలని డా. జె. వెంకటి తెలిపారు.

## రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం
### మాజీ కార్పొరేటర్ బాబురావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బాబురావు కెపిహెచ్బి కాలనీలోని రోడ్ నెంబర్ 23 ఈడబ్ల్యుఎస్ కాలనీ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృఎద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని తెలిపారు.. అలాగే మల్కాజ్గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని పిలుపునిచ్చారు.. మౌలిక సదుపాయాలు కల్పనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ ఇబ్బంది లేకుండా నిధులు కేటాయించి డివిజన్ అభివృఎద్ధికి ఎంతో కృఎషి చేశారని అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లాక్ష్మీరాజ్యం, పవన్ కుమార్, జాన్ మోజెస్, యాదుల్, వంశీ, మహిళలు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి అభివృద్ధికై రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం : కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మల్కాజ్ గిరి అభివృఎద్ధికై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లోని ధర్మారెడ్డి ఫేస్ 2, ఎస్ ఎస్ కాలనీ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని తెలిపారు.. బిఆర్ఎస్ పార్టీ పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అందుకునే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ముఖ్యంగా కేపిహెచ్బి డివిజన్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదని అన్నారు.. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృఎష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, ప్రధాన కార్యదర్శి రాజేష్, పాతూరి గోపి, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, ప్రతాప్, సుధాకర్ రెడ్డి, తులసీదాస్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీనివాస్, నారాయణరెడ్డి, మాలాద్రి, అగమయ, నాగార్జున, దయాకర్ గుప్తా, గణేష్ నాయక్, త్రినాథ్, రాజా వెంకటరావు, రాంధన్ నాయక్, తిరుపతి, ఏసుబాబు, భవాని, లత, రమాదేవి, మల్లికాంబ, విజయ, హేమ, కృఎష్ణకుమారి, పద్మా రెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకట్ నాయక్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృఎష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజిన్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్ నాయక్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెంకన్న, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ మలబార్‌లో మైన్ డైమండ్ షో ప్రారంభం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ప్రపంచంలో అతి పెద్ద జ్యులెవరి సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ దిల్సుఖ్నగర్ షోరూములో 'మైన్ డైమండ్స్ షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ డైమండ్ అతి వేగంగా పెరుగుతున్ననమకమైన జ్యులరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ దిల్సుఖ్నగర్ షోరూములో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శథను ప్రారంభించారు.

ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులు గా వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తునారు .మీకు నచ్చిసొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ దిల్సుఖ్నగర్ షోరూం లో 4 మే 2024 నుండి 12 మే 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ రదీష్ తెలియజేసారు.

మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలు అందిస్తుంది. ఖచిత్రమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటవుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మారిడిపై

### వార్షిక ఆదాయం నుండి ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్న మలబార్ సంస్థ

శూన్యతగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మారుతో ధృఎవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిరహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృఎవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గార్డెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి కారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్ననమకమైన జ్యువలరీ బ్రాండ్, మలబార్ గ్రూప్ కి సంబందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామజిక సంస్థాగత బాధత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య,నిరు పేదలకు గృఎహ నిర్మాణం, మహిళా సాధికారిత, ఇంకా పరావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్ ఆభరణాల విక్రయ వాప్తారంలో ఒక ప్రతేకత ఏర్పరచుకుంటూ ఇండియా, ఆస్ట్రేలియా, కెనడా, యూ.కె, యు.ఎస్.ఎ. సింగపూర్, మలేషియా, యు.ఎ.ఇ, ఖతర్, కె.ఎస్.ఎ, ఒమన్, కువైట్, బహ్రెయిన్ దేశాలలో 350 షోరూములకు పైగా విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ రద్దీష్ గారు వివరించారు.

## కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మాదిగ సంఘాలు



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృఎద్ధికి తోడుగా నిలవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘాల సమైక్య, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, మహా ఎంఆర్పిఎస్, తెలంగాణ దళిత దండు, తెలంగాణ దళిత బహుజన సమితి సంఘాల అధ్యక్షులు శనివారం కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బిజెపి టిఆర్ఎస్ పార్టీలు దళితులను సంపూర్ణంగా మోసం చేశాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను ముఖ్యమంత్రి చేస్తానని రెండు ఎకరాల భూమి దళిత బంధు కో ఉద్యోగం అంటూ 10 ఏళ్లు మోసం చేశాడని అన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను కేసీఆర్ లాక్కుని రైతు వేదికలు వైకుంఠ దానాలు కట్టించి తమను ఆర్థికంగా అణిచివేశాడని ఆవేదన చెందారు. హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న దళితుల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అందజేసి కోట్లు దండుకున్నాడని వెల్లడించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన వ్యక్తికి దళితులు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో దళితుల వర్గీకరణ చేస్తానని ప్రకటించిన మోడీ 10 ఏళ్లు కాలయాపన చేసి, ప్రస్తుత ఎన్నికల్లో కమిషన్ పేరుట సాగదీసేందుకు మళ్లీ పూనుకున్నాడని అన్నారు .ఉష మెహత కమిషన్ దళిత వర్గీకరణ న్యాయమైనది అని ప్రకటించిన, బిజెపి ఆ కమిషన్ డిమాండ్లను అమలు చేసేందుకు పూనుకోవటం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా దళితుల పైన దాడులు పెరిగాయని అన్నారు. ఎన్నికల్లో 400 స్థానాలను గెలిపిస్తే దేశంలో అధ్యక్ష పాలన రావడం ఖాయమని చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు కావడం తప్పదని చెప్పారు. అందుకే సామాజిక న్యాయాన్ని పాటించే కాంగ్రెస్ను దేశంలో గెలిపించి, రాహుల్ను ప్రధాని చేయాలని ప్రకటించారు. అప్పుడు మాత్రమే బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,ముస్లిం, మైనారిటీలకు అన్ని రంగాలలో అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. కనుక రేపు తెలంగాణలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ జాతి యావత్తు కాంగ్రెస్ వెంట నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాము మాదిగ,తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డా యాదయ్య మాదిగ,తెలంగాణ దళిత బహుజన సంఘం అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్ మాదిగ, తెలంగాణ దళిత దండు అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు మాదిగ, మహా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బాగా నరసింహారావు మాదిగ, మాదిగ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవార్‌పేట శాఖ (00531)**

గాయత్రి ఎస్టేట్ మెయిన్ రోడ్డు, కర్నూలు. ubin0800538@unionbankofindia.bank

**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

Ref:00531/13(2)/జమ్మన్నమాదాను తేది: 10-04-2024 ప్రదేశం:కర్నూలు

1). శ్రీ **జమ్మన్న మాదాసు** (దరఖాస్తుదారు) తండ్రి : శ్రీ సుంకన్న మాదాసు, ఇంటి నెం.69-706, మాలవీధి, జొహరాపురం, కర్నూలు, కర్నూలు - 518002.

2). శ్రీ **అర్షద్ సయ్యద్** (కో-ఆబ్లిగెంట్) తండ్రి: అబ్బాసమియా, 8-2-693, లొపలోమ కేవ్స్, రోడ్ నం.12, బంజారాహిల్స్, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500033 వారికి

ఆర్యా / అమ్మా,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.

పైన తెలిపిన చిరునామాలోని నం.1 అయిన మీరు మా బుధవార్‌పేట శాఖ (00531) నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలను పొందారు మరియు బకాయిలు / వాయిదా / వడ్డీని తిరిగి చెల్లించుటలో / ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించుటలో మీరు విఫలమయ్యారు మరియు అందువలన ఆర్‌బిఐ మార్గదర్శకాల నిబంధనలో ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు అనుగుణంగా మీఖాతా/లు 09.04.2024 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించ బడినది. 09.04.2024 నాటికి మొత్తం రూ. 21,26,232.34 (ఇరవైఒక్క లక్షల ఇరవైఆరు వేల రెండు వందల ముప్పయిరెండు రూపాయల ముప్పయినాల్గు పైసలు) మీఖాతాలో బకాయిగా ఉన్నాయి.

పైన తెలిపిన ఖాతా(ల)కు సంబంధించి పైన తెలిపిన చిరునామాలోని నం.1 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

| సౌకర్య రకం HLGEN- హౌసింగ్‌లోన్ | ఎన్‌పిఏ తేది 09.04.2024 నాటికి బకాయి మొత్తం రూ. | వర్తింప చేయబడని వడ్డీ రూ. | అపరాధ వడ్డీ రూ. | బ్యాంక్‌కు అయిన వ్యయం/ ఛార్జీలు | బకాయి మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| 005330100086450 | 20,81,035.53 | 45,196.81 | 0.00 | 0.00 | 21,26,232.34 |

మొత్తం బకాయి: రూ. 21,26,232.34 (ఇరవై ఒక్క లక్షల ఇరవైఆరు వేల రెండు వందల ముప్పయి రెండు రూపాయల ముప్పయి నాలుగు పైసలు) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు.

బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తం బకాయి లేదా చెల్లించబోయే మొత్తం బకాయి నిమిత్తం తిరిగి చెల్లింపు హామీ కల్పించేందుకు దిగువ వివరించబడిన స్థిరాస్తి తనఖా రూపంలో శ్రీ జమ్మన్న మాదాసు దస్తావేజు పత్రాలు నిర్వహించారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ కల్పించారు.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరణ: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, కర్నూలు నగరం, జొహరాపురం రోడ్డు, రివర్‌వ్యూ కాలనీ, 40వ వార్డులో మునిసిపల్ డోర్ నెం. 40/37-యల్-20 (అస్సెస్‌మెంట్ నెం. 1016005321) కలిగి, కర్నూలు గ్రామ సర్వే నెం. 177/5 & 193/4ఎ3లో ఆమోదిత లేఅవుట్ ఎల్‌పి నెం.109/78లో ప్లాట్ నెం.15 & 16 కలిగి 620.0 చ.గజాల విస్తీర్ణపు భూమిలో భాగంగాఉన్న క్యాపిటల్ టవర్స్ పేరు మరియు శైలి కలిగిన భవనం ఆవరణలో 56.36 చ.గజాల విస్తీర్ణపు విభజింప బడని అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాతో సహా 1440 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా విస్తీర్ణం గల, 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 కలిగిన, జమన్న మాదాసుకు చెందిన అసంపూర్తిగా నిర్మితమైన నివాస ఫ్లాట్ యావత్తు. క్యాపిటల్ టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రదేశం మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 17, పశ్చిమం: ప్లాట్ నెం.14, ఉత్తరం: 30 అడుగులవెడల్పు రోడ్డు, దక్షిణం: హంద్రి పరంపోగు. క్యాపిటల్ టవర్స్ అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 ప్రదేశం మరియు సరిహద్దులు: తూర్పు: సెట్ బ్యాక్, పశ్చిమం :మెట్లు మరియు ఓపెన్‌టుస్కై, ఉత్తరం:కారిడార్ మరియు ఖాళీప్రదేశం, దక్షిణం:సెట్‌బ్యాక్.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)లోని నిబంధనల మేరకు మీచే వ్రాసుకోబడిన రుణ దస్తావేజు పత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం మొత్తం రూ. 21,26,232.34 (ఇరవై ఒక్క లక్షల ఇరవైఆరు వేల రెండు వందల ముప్పయి రెండు రూపాయల ముప్పయి నాలుగు పైసలు) కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటు బకాయిలను ఈప్రకటన అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా పూర్తిగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని ఇందుమూలముగా కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగిస్తూ పైన తెలిపిన సెక్యూరిటీలను జప్తు చేసుకోవడం మాకు తప్పనిసరి అవుతుంది.

చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన మీదట, బ్యాంక్ యొక్క సమ్మతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడ్డారు / నివారించబడ్డారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్13లోని సబ్‌సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

-మీ విశ్వాసపాత్రులు, అధీకృత అధికారి

## ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి : సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృాఎద్ధి కోసం మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని సమిష్టిగా కృాఎషిచేసి గెలిపించుకోవాలని హస్తినావురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. హస్తినావురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తో కలిసి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృాఎద్ధి కార్యక్రమాలు వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలిపారు. పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలకు గాను ఐదు గ్యారంటీలు అమలు చేశారని ఆమె తెలిపారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. కస్తూరి కాలనీ ,భాగ్యనగర్ ఫేస్ 2, సాయి తిరుమల ఎంక్లేవ్ కాలనీ ,హస్తినావురం నార్త్ కాలనీ ,గోకుల్ ఎంక్లేవ్ ,ఇంద్ర కాలనీ ఫేస్ 1, ఫేస్ 2 కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేరంగుల కృాఎష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత మల్లేష్ గౌడ్, రాజు గౌడ్, సాయి రెడ్డి ,సతీష్ రెడ్డి, కంచి విష్ణు, దర్గా శీను ,బలరాం, రామకృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం : జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజిన్ కు చెందిన మైనారిటీ సోదరులు షౌకత్ అలీ మున్నా, సయ్యద్ సహకారంతో పలువురు మైనారిటీ సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో ఇస్మాయిల్, కాజా మియా, ఫారూఖ్, ఖలీమ్, షాహిద్ అలీ, షేక్ గౌస్, ఫిరోజ్, యాకుబ్, గౌస్, షఫీ, అరుణ, పర్వీన్, యస్మిన్, మహముదా పాల్గొన్నారు.

## మాధవిలత గెలుపుకి కృషి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవిలత ని మర్యాదపూర్వకంగా న్యూజెర్సి కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆమె గెలువు కృాఎషి చేస్తుబ్న శివవిష్ణు మందిర ఫౌండర్ చైర్మన్ హెడ్ ప్రీస్ట్ రఘుకుమార్ శంకరమంచి, షిరిడి మందిరం నిర్వాహకులు, వేంపాటి వెంకట రవికుమార్ ఫైనాన్స్ వింగ్, టీఎస్ఆర్టీసీ, అద్దేపల్లి వెంకటలక్ష్మివరప్రసాద్, నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్,కాలేజ్,డైరెక్టర్టైనింగ్ అండ్ ప్లేస్మెంట్,ఎర్రగడ్డ ఎక్స్ డివిజన్ప్రెసిడెంట్ గూడూరి శ్రీధర్ రెడ్డి తదితరులు హైదరాబాద్ ఎంపీ సీట్ గెలువు కొరకు అహర్నిశలు కృాఎషి చేస్తూ ఉన్నారు.అందరు జాతికి మతానికి ఓటు కాదు, న్యాయానికి, ధర్మానికి ఓటు వెయ్యాలి అని బిజెపి అభ్యర్థిని గెలిపించాలి అని కోరారు.



కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ఫేస్-1 కాలనీలో శనివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి మద్దతు పలికిన పాస్టర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ లో ఎమ్మెల్యే అద్వర్యంలో కార్యలయంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాస్టర్ల తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పూర్తి స్థాయి మద్దతు తెలియచేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. క్రైస్తవ సమాజం కోసం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృాఎషి చేశారు అని అన్నారు. క్రైస్తవుల అభివృాఎద్ధి కోసం ఎంతగానో పాటుపడినారు అని, క్రిస్మస్ వేడుకలలో భాగంగా బట్టల పంపిణీ చేపట్టడం జరిగింది అని అన్నారు. అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటు రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృాఎషి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. పేద ప్రజలకు ఒక తండ్రిగా ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలన కావాలంటే బీజేపీని గెలిపించుకోవాలి : బీజేపీ నేత కిలారి మనోహర్ పిలుపు






వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రపంచంలో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ పాలన కావాలంటే భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాలని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో జరిగిన బీజేపీ కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిలారి మనోహర్ మాట్లాడుతూ మన దేశాన్ని సుసంపన్నంగా, సురక్షితంగా మార్చుకోవాలంటే మరోసారి మోడీ సర్కార్‌కు అవకాశమివ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మచ్చలేని కిషన్‌రెడ్డి కావాలోల కబ్జాదారులు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయంతో బీజేపీని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్ చంద్ర, నాయకులు విజయ్ కుమార్, విజిత్, నవీన్, రూప, సుప్రియగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలి

### మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన దేశ ప్రధాని నరేంద్రమోడీ ని మోడోసారి ప్రధానమంత్రిగా చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి నాయకులనుద్దేశించి ప్రసంగించారు. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం సేవ చేస్తూ ప్రపంచంలోనే ఎన్నో నిర్ణయాత్మక నిర్ణయాలతో గౌరవాన్ని పెంచిన శ్రీ నరేంద్రమోడీ ని అందరం అభినందించి ప్రజలందరూ మూడోసారి ప్రధాన మంత్రి చేయాలని అందుకు అందరం కష్టపడి స్థానిక అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించుకోవాలని మేకల సారంగపాణి అన్నారు. రాజస్థాన్ నుండి బీజేపీ మంత్రివర్యులు ఎమ్మెల్యే ఆరాచంద్ ఇక్కడికి పర్యవేక్షకులుగా విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తార చందు మాట్లాడుతూ కిషన్ రెడ్డి చాలా మంచి వ్యక్తి అని అందరితో ప్రేమ ఆప్యాయతలతో ప్రజలకు సేవచేస్తున్నాడని అందరూ కలిసి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలి పించాలని తార చందు అన్నారు. మేమంతా ఈ పది రోజులు ఇక్కడే ఉండి కిషన్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, బండ కార్తిక రెడ్డి, కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, పోచయ్య, సతీష్, రాము వర్మ, మహేష్ గౌడ్, ఇతర ప్రముఖులు సీనియర్ నాయకులు పాల్గొ న్నారు.

## నాగులూరి సాయిబాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో సందీప్ రాజ్, అనిల్ కుమార్, రవి శంకర్, కొండల్, కిషన్ మామా పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి ఈటల గెలుపు ఖాయం

### మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ :మల్కాజ్ గిరి లోక్ సభ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా..శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా సెక్రెటరీ ★పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరంగా తెలియపరుస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఈటెల రాజేందర్ ను బారి మెజార్టీతో గెలిపించి మన మల్కాజ్గిరి పార్లమెంట్ సీటును ప్రధానమంత్రి మోడీ బహుమతిగా అందించాలని కోరుతు డోర్ టు డోర్ కంపెనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సెక్రటరీ బొంత హరికృాఎష్ణ, అంకిత్ సింగ్, సుదర్శన్ ముదిరాజ్, జెల్ల రవి రాజ్ కుమార్, సునీల్ జాదవ్ కుమార్ కృాఎష్ణంరాజు వెంకటరెడ్డి రవీందర్ పాల శ్యాం కుమార్ దామోదర్ భూషణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 'ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్'కు 'సాహసి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాజారాం మోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్‌కు తంగెళ్ళపల్లి కనకాచారి రచించిన 'సాహసి'కవిత్వం పుస్తకం ఎంపికయ్యింది. తన పుస్తకం కు వచ్చిన ఈ అరుదైన గౌరవం పట్ల తంగెళ్ళపల్లి హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణపౌర గ్రంథాలయ సంస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతు తెలిపిన మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పిలిస్తే పలికే నాయకుడు ,బలహీన వర్గాల ముద్దుబిడ్డ సికింద్రాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ కు మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం (ఎమ్మార్పీఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని వెల్లడించారు. శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ ,మాదిగ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రుషిపాక గణేష్ మాదిగలు మాట్లాడారు... బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దళితులను మోసం చేశాయని చెప్పారు. వంద రోజులలో వర్గీకరణ చేస్తామని బిజెపి, ప్రస్తుత లోక్సభ ఎన్నికల్లో దళితులకు టికెట్ లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేశాయని అన్నారు. బీఆర్ఎస్ మాత్రమే గత పదేళ్లుగా రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ అవకాశాలలో అండగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలోని 80 లక్షల జనాభా ఉన్న మాదిగలు గత పది ఏండ్లుగా మోసం చేస్తున్న బిజెపికి, ప్రస్తుత కాంగ్రెస్కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని దళితులు, వికలాంగులు పద్మారావు గౌడ్ గెలువు కోసం గడపగడపకు తిరగాలని విజ్ఞప్తి చేశారు. పద్మారావు గౌడ్ గెలువు, ఈ రెండు పార్టీలకు చెంపపెట్టు లా మిగలనున్నదని దళిత వికలాంగుల వర్గాలకి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఎన్నికల వాల్పోస్టర్ను ఆవిష్కరించి.. బీఆర్ఎస్ జిందాబాద్.. పద్మారావు గౌడ్ విజయం తధ్యమంటూ నినాదాలు చేశారు . ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మీసాల కుర్మయ్య మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వుట్టల సందీప్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంధువుల ఆనంద్ మాదిగ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ, కన్వీనర్ నారపాక అంజి మాదిగ, నక్క రమేష్ మాదిగ, విహెచ్పిఎస్ బిక్షపతి, నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా పత్రికలే : సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలేనని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సియాసత్ ఉర్దూ పేపర్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్ర అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృూష్టికి తీసుకు రావడం అవినీతిని వెలికితీయడంలో పత్రికలు ప్రసారమాధ్యమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పత్రిక 75 సంవత్సరాలు మముగడ సాగించడం గొప్ప విషయం అని అన్నారు. పత్రిక నడపాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. దేశం కోసం ప్రాణాలు ధార పోసింది దేశానికి దశ దిశ చూపింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి హయాం లో దేశ ప్రజలకు వరిగింది ఏమీ లేదన్నారు. జీఎస్టీ పేరుతో దేశ ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృూద్ధికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సియాసత్ పేపర్ ఎండి అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

## పేద ప్రజల కళ్ళలో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాష్ట్రంలోని పేద ప్రజల కలలో వెలుగు నింపడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలో కుల, మత, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్కుడ గ్రామంలోని ఓ అనుచరుడు ఇంటికి వెళ్లారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాక గురించి తెలుసుకున్న గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ఆయనను కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డికే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో చేవెళ్ల ప్రాంత ప్రజలకు నరేంద్ర మోదీ చేరువయ్యారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇక భారతీయ జనతా పార్టీ విజయం సాధించాలనే సంకల్పంలో గ్రామాలకు గ్రామాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వీడుతున్నారని అన్నారు.

# కాంగ్రెస్ ప్రచారం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ లో కాంగ్రెస్ ప్రచార్ హోరు సాగుతుంది.దానం నాగేందర్ గెలువు కోసం ఎండలో సైతం కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు.రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ నేతృూత్వంలో దుర్గా నగర్ కాలనీకి చెందిన చంపాపేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి నీ పార్టీ కండువాతో సత్కరించి సాధరంగా కాంగ్రెస్ పార్టీలోకి శనివారం ఆహ్వానించారు. చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,శ్రీధర్ రెడ్డి ,సూదిని మనోహర్ రెడ్డి, సూదిని రామ్ రెడ్డి, దుర్గారెడ్డి ,నిష్కాంత్ రెడ్డి, గౌతమ్ రెడ్డి మొదలగు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు .బత్తుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకానికి ఆకర్షితునై అభివృూద్ధి జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృూద్ధి జరుగుతుందని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందనీ పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం : కార్పొరేటర్ రావుల శేషగిరి రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కోరారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీ నాయకులు రచ్చ చక్రధర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి రావు ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చి వారి మనుగడను అభివృూద్ధి పథంలో నడిపించేది కేవలం బిజెపి పార్టీ అని, తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి ఈటల రాజేందర్ ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్, పార్లమెంట్ కో కన్వీనర్ ఎం ఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, ఓబీసీ మోర్చా మదన్ గౌడ్, బీజేవైఎం కార్యదర్శి నరసింహ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు అమలేశ్వరి, నిజాంపేట కమిటీ సభ్యులు శేషారావు, విజయ్ కౌశిక్, సుబ్బారావు, పద్మ ప్రసాద్, గాజుల సుజాత, మురళి, బాబూ చౌదరి, రామకృూష్ణ, జీవీ రెడ్డి, ఉమామహేష్, శ్రీకాంత్, ప్రసాద్, నగేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజా సంక్షేమని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో అధిక మెజారిటీ గెలిపించాలని, గడప గడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువుకు కృూషి చేయాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. ఈనెల 13 న జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఉదయం 06:30 గంటలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 30వ వార్డ్ లోని జర్నలిస్ట్ కాలనీలో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ చెరువు సమీపంలో గల పార్క్ లో వాకింగ్ కి వచ్చిన ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించి, వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృూషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కే.ఎస్.ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులే ఉత్తమమైన పౌరులను సమాజానికి అందిస్తారు : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నేటి బాలలైన రేపటి పౌరుల భవిష్యత్తును, తద్వారా దేశ గమనాన్ని నిర్ణయించేది ఉపాధ్యాయులేనని, ఉత్తమ గురువులే ఉత్తమమైన పౌరులను సమాజానికి అందించి, సుశిక్షితులైన మానవ వనరులుగా తీర్చిదిద్దే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు వాక్సషన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి సూచించారు. శనివారం శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజుని షాపూర్ నగర్, హెచ్ఎంటి టౌన్ షిప్ లో నూతనంగా నిర్మించిన వాక్సషన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రావలసిందిగా స్కూల్ యాజమాన్యం సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో గాజులరామారం బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## నాంపల్లి మల్లేపల్లి చౌరస్తా వద్ద ఎన్నికల రోడ్ షోలో పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి కె.టి.ఆర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌కు మద్ధతుగా శుక్రవారం రాత్రి నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి చౌరస్తావద్ద బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు షో కార్యక్రమానికి మాజీ మంత్రి,బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్. పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కె.టి.ఆర్. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల పేరుతో,ప్రజలను మభ్య పెట్టిందేతప్పా,పూర్తిస్థాయిలో ఆరు గ్యారంటీలు అమలు కాలేదని,బి.ఆర్.ఎస్. పార్టీయే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను పూర్తి చేసిందని,రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ళిందని ఆయన గుర్తు చేశారు. ఈనెల 13వ తేదిన జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా బి.ఆర్.ఎస్. పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకే తమ విలువైన ఓటును వేసి,తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ,ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావుతోపాటు పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికాలో డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్‌కు ఘన సన్మానం

## సత్కరించిన యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టె క్సాస్ ప్రొఫెసర్లు, డైరెక్టర్లు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సమాజ సేవలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోఘం అని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ అమెరికా డైరెక్టర్ మరియు ప్రొఫెసర్ లావిరి మొర్రో అన్నారు. యు ఎన్ టి ఆధ్వర్యంలో యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గత 40 సంవత్సరాలుగా సమాజ సేవలో నిరంతరం నిర్విరామంగా సమాజాభివృా ఎద్ధికి కృాఎషి చేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకొని యువకులు ,విద్యార్థులు సమాజాభివృాఎద్ధికి కొరకై కృాఎషి చేయాలన్నారు. 1984 సంవత్సరం నుండి 2024 నేటి వరకు నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణ ,శాంతి, మతసామరస్యం ,జాతీయ సమైక్యత ఎయిడ్స్ ,క్షయ నివారణ గుండె ,కిడ్నీ, మలేరియా, కరుణా వైరస్, క్యాన్సర్ మధుమేహం, గుండెపోటు , మాదకద్రవ్యాల వ్యతిరేకంగా , కాలుష్య నియంత్రణ ,ధూమపానం, న్యాయ అవగాహన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, గుట్కా ,పాన్ మసాలా తదితర అంశాలతో పాటు యువజన విద్యార్థి మహిళా సంక్షేమ అభివృాఎద్ధి కొరకై చేసిన సదస్సులను , ర్యాలీలను గుర్తించి సన్మాన కార్యక్రమానీ నిర్వహించినట్టు ప్రొఫెసర్లు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డేవిడ్ ఏ డైని ,ప్రొఫెసర్ ఒలివియా హైనెస్, ప్రొఫెసర్ స్టింగ్టే స్బులర్, ప్రొఫెసర్ గాయత్రి తోపాటు ఫ్యాకల్టీ మెంబర్స్ ,యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొని డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా యూనివర్సిటీ నుండి ప్రశంసా పత్రం బొక్కితో ఘనంగా సన్మానించారు. గత 40 సంవత్సరాలుగా కేంద్ర ,రాష్ట్ర మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రులు ,గవర్నర్లు, హైకోర్టు జడ్జిలు ఇతర స్వచ్ఛంద సేవ సంస్థలతో ఎన్నో అవార్డులను అందుకున్నారని డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా కొనసాగుతూ నిరంతరం ప్రజా సంక్షేమ అభివృాఎద్ధి కొరకు సేవలందిస్తున్నానని వివరించారు. గత సంవత్సరము గత 40 సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలను ఫోటోలు , ఇన్విటేషన్,పత్రికల వచ్చిన ఆర్టికల్స్ ను వివరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డేవిడ్ ఏ డైనినీ డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాలువా, పుష్ప గుచ్చం తొ ఘనంగా సన్మానించారు.

### బేగంబజార్-జాంబాగ్ డివిజన్‌లో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ శనివారం బేగంబజార్,జాంబాగ్ డివిజన్లలోని గౌలిగూడ చమన్,సాయిరాం పాన్ షాప్,మహరాజ్ గంజ్, దత్తాత్రేయ గల్లీ, సోని భవన్,కిషన్‌గంజ్ నాలా, ఉస్మాన్‌గంజ్,రిసాలా అబ్దుల్లా పరిధిలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి,ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతానని ఆయన స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. మాజీ సి.ఎం. కె.సి.ఆర్. హాయంలో ప్రవేశపెట్టిన పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే,బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్. సీనియర్ నేతలు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్ళు,కాలనీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

### సహాయం చేసిన వారిని గెలిపించండి-హీరో సుమన్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః డా.కొండూరు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్టు(డా.కొండూరి హరినారాయణరెడ్డి,చైర్మెన్),పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ (కే.మురళీమోహన్‌రాజు, అధ్యక్షులు)సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ పత్రికాదినోత్సవాన్నిత్యాగరాయగానసభలో నిర్వహించారు సహాయం చేసినవారిని ఏపీలో సీఎంగా గెలిపించాలని ప్రజలను కోరారు హీరో సుమన్, పత్రికలు రైట్ డైరెక్షన్ ఇవ్వాలని కోరారు. తాను కర్మసిద్ధాంతం నమ్ముతానని అన్నారు. తన తల్లిదండ్రులు సేవే లక్ష్యంగా ఉండేవారని, ఆ వారసత్వం తనకు వచ్చిందని, ఎన్నోగుప్తదానాలు చేయగలగడం తన అదృష్టమని అన్నారు. కరోనా సమయంలో పత్రికలు.పాత్రికేయులు చేసిన సేవలు గొప్పవని అన్నారు. పాత్రికేయులను హీరో సుమన్ సత్కరించారు..చంద్రమహేష్, డా.బూర్గుల మధుసూదన్‌రావు, ఉన్నం సుబ్బారావు, యస్.రామచంద్రరావులు అతిథులుగా పాల్గొన్నారు.డా.యస్.పి.భారతి నృత్యగురువు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు.

# తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః "బీజేపీ నయవంచన –10పంవత్సరాల నిరంకుశ పాలన 10దారుణ మోసాలు" శీర్షికన రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఓ బుక్‌లెట్‌ను ప్రచురించి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో విడుదల చేసింది. వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు.కాంగ్రెస్ , బీజేపీలు చేసిన ఎన్నో చారిత్రిక తప్పిదాలు దేశప్రగతిపై ప్రభావం చూపాయన్నారు. కేంద్రస్థాయిలో లోక్‌సభఎన్నికల సందర్భంటో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి రవి పాల్గొన్నారు.

# ప్రజల గొంతుగా నిలుస్తాను

## - బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; అన్ని వర్గాలకు చెందిన ప్రజలతో తనకు సాన్నిహిత్యం ఉందని, నగర ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనను ఎంపీ గా గెలిపిస్తే ప్రజా గొంతుకగా నిలుస్తానని సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాంపల్లి నియోజకవర్గంలో విస్తృాఎతంగా పర్యటించారు. రెడ్ హిల్స్ డివిజన్ పరిధిలో మహావీర్ ఆసుపత్రి, మాసాబ్ ట్యాంక్, అంబేద్కర్ నగర్, చింతల్ బస్తీ, తదితర ప్రాంతాల్లో శాసనమండలి సభ్యుడు ఎం ఎస్ ప్రభాకర్, సీనియర్ నేత లు ఆనంద్ గౌడ్, ఇతర నాయకులతో పర్యటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ మైనారిటీ ల ప్రయోజనాలను బీ.ఆర్.ఎస్. పార్టీ మాత్రమే పరిరక్షిస్తుందని, అన్ని ఇతర పార్టీలు మైనారిటీలను ఓటు బ్యాంకుగా మాత్రమే మార్చుకున్నాయని అన్నారు. సికింద్రాబాద్ ఎంపీ గా తన గెలుపు ఖాయంగా మారిందని, ప్రజలు ఆదరిస్తున్నారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. అలవిగాని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేయబోమని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు.

### నివేదిత సాయన్నకి సంపూర్ణ మద్దతు- 6వ వార్డ్ ఓటర్లు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డు ప్రజలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత భేటీ అయ్యారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి కాలనీవాసులతో సమావేశమయ్యారు. కార్తీక్ ఎన్ క్లేవ్ , కిరణ్ ఎన్ క్లేవ్, రైల్ కాలనీ , జవహర్ రైల్వే కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని నివేదిత తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరారు. ఈసందర్భంగా జనమంతా నివేదిత సాయన్నకు సంపూర్ణ మద్దతు పలికారు.

### వనస్థలిపురంలో బిసి నాయకుడు కుట్ల నర్సింహ్మాయాదవ్‌పై దాడి

### - తీవ్ర గాయాలు - ఆసుపత్రిలో చికిత్స - ఎదుగుదలను ఓర్వ లేక అగ్ర వర్ణాల కుట్ర అన్న అభిమానులు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మ యాదవ్‌పై దాడి జరిగింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ టైప్ క్వార్టర్స్‌లో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న నర్సింహ్మాయాదవ్‌పై బిఎన్‌రెడ్డినగర్ కు చెందిన కొంత మంది యువకులు అకారణంగా దాడి చేసి పిడి గుద్దులతో కొట్టారు, పథకం ప్రకారం వచ్చిన యువకులు తమ చేతులకు కడియాలు తొడుక్కొని వచ్చి కొట్టారని ప్రచారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెల్లడించారు. దీంతో తీవ్ర గాయాల పాలైన కుట్ల నర్సింహ్మను కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు తరలించగా అక్కడ ఒక్క సారిగా ఆయన కుప్పకూలి పోయారు. దీంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న కుట్ల నర్సింహ్మాయాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ తో పాటు ఇతర నాయకులు పరామర్శించారు. వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న కుట్ల నర్సింహ్మ యాదవ్ ఎదుగుదలను చూసి ఓర్వ లేనిఅగ్ర వర్ణాలకు చెందిన నాయకులే ఈ దాడికి పాల్పడ్డారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివరించారు. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, కుట్ల నర్సింహ్మ యాదవ్‌కు రక్షణ కల్పించాలని వారు కోరారు.

## వెంకటగిరిలో మెట్టుస్ కిచెన్ ఫ్రీ హోమ్ డెలివరీ ఫుడ్

**- పార్టనర్స్ గా జోమోటో, స్విగ్గీ - శేఖాహారులకు ప్రత్యేక వంటకాలు**

**- ఎండీ ప్రశాంత్ సుగ్గల సారథ్యంలో ఆహారప్రియులకు సరికొత్త రుచులు**




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆహారప్రియులకొరకు సంతృా ఎప్తికరమైన వంటకాలతో వెంకకగిరి లో మెట్టుస్ కిచెన్ ముందుకు వచ్చింది. వెంకటగిరి గణేష్ మండపం వెనుక లైన్ లో ఏర్పాటు చేసినమెట్టుస్ కిచెన్ కి విశేష ఆదరణ కనబడుతుంది. మెట్టుస్ కిచెన్ ఎండీ ప్రశాంత్ సుగ్గల సారథ్యం లో శేఖాహారులకు ప్రత్యేక వంటకాలు అందిస్తూ మాంసాహారులకు అన్ని రకాల వంటకాలతో ముందుకొచ్చింది. అద్భుతమైన ఫుడ్ అందుబాటులో ఉండటం తో జోమోటో, స్విగ్గీ మెట్టుస్ కిచెన్ నీ ఫుడ్ పార్టనర్ గా ఏర్పాటు చేసుకొని ఆహారప్రియులకు రుచికరమైన వంటకాలు అందిస్తుంది.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయన్నారు.చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్రంలోని బీజేపీ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ కోటి ఉద్యోగాలు అంటూ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసానికి మద్దతుగా మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఇంటింటి ప్రచారం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ టిఎన్జిఓస్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ కార్యకర్తలు,ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు తదితరులు ఉన్నారు.

## కొండా సమక్షంలో బిజెపిలోకి చేరికలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్ స్వర్ణలత సుదర్శన్ నాయకత్వంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశము మొత్తం నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి సంకల్పించిందన్నారు. ఆయన నాయకత్వంలోని భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా అభివృాఎద్ధి చెందిందని, 2047 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా భారతదేశం ఆవిర్భవించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుంచి 2 లక్షల భారీ మెజారిటీతో తనను ప్రజలు గెలిపించబోతున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి ఆ మెజార్టీని భారీగా పెంచాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో ఇకపై భవిష్యత్తు లేదని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణలోని ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## దానం నాగేంద్ర కు మద్దతుగా యూసుఫ్ గూడాలో నవీన్ యాదవ్ పాదయాత్ర

**అడుగడుగునా హారతులు ఇచ్చిన మహిళలు**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి.దానం నాగేందర్ కి మద్దతుగా జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ నవీన్ యాదవ్ స్వాగతం పలికారు. శనివారం యూసుఫ్గూడ చెక్పోస్ట్, కృాఎష్ణ నగర్ 'ఏ' బ్లాక్, ఎల్ ఎన్ నగర్, గణపతి కాంప్లెక్స్, యూసుఫ్గూడ బస్తీ, శ్రీ కృాఎష్ణ నగర్, వెంకటగిరి ప్రాంతాల్లో నిర్వహించిన పాదయాత్ర లో విశేష స్పందన కనబడింది. స్థానిక నాయకులు ఇ ఎల్ రామయ్యా, వెంకట్ రెడ్డి, గాలయ్య, ఆనంద్, ఖాలీద్, సలీమ్, యశ్వంత్. మల్లిఖార్జున్, బుజ్జి, తదితరులతో పాటు బస్తీ నాయకులు, మహిళా సంఘాలు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ పాదయాత్ర ఆధ్యాంతం ఆసక్తికరంగా సాగింది. ప్రతి ఒక్కరూ నవీన్ నీ వెంటే మేము అంటూ చెప్పడం , నవరన్ వెంట నడవడం కృాఎష్ణ నగర్ ఒక్కసారిగా కాంగ్రెస్ మయం అయ్యింది.

## హెల్త్ కేర్ రంగంలో అపార అవకాశాలు

**-ఐహెచ్ఎంఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్ అన్సారి**

**-హెల్త్ కేర్ రంగంలో అపార అవకాశాలు**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మేనేజ్మెంట్ రిసెర్చ్ (ఐహెచ్ ఎంఆర్) అసోసియేట్ ప్రొఫెసర్ షంసుజమాన్ అన్సారీ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వైద్యరంగంలో ఉపాధి అవకాశాలు, సంస్థ అందిస్తున్న కోర్సుల వివరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రదీప్ కుమార్ తో కలిసి నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డాటా సైన్స్ కోర్సు బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరస్ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో హెల్త్ వర్కర్ల అవసరం పెరుగుతుందని అన్నారు. దీంతో ఆ రంగంలో విస్తృాఎతమైన అవకాశాలు పెరిగాయని చెప్పారు. వైద్యరంగంలోని కొరతను తీర్చేందుకు తమ సంస్థ ఎప్పటికప్పుడు నూతన కోర్సులను ప్రవేశపెడుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే ఏఐ ఆధారిత కోర్సును ప్రవేశపెట్టినట్టు చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోర్సు కు అర్హులని అన్నారు. రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు దేశంలోనే కాక విదేశాల్లో సైతం మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు.కనీస డిగ్రీ విద్యార్హతతో తాము అందిస్తున్న కోర్సులలోశిక్షణ పొందిన వారుదేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థల లో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉత్తమ వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దానం మా ప్రాణం... గెలుపు తథ్యం

**ఇంటింటా ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మా లక్ష్మి రామన్ గౌడ్ దంపతులు కరపత్రాలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. శనివారం కార్యకర్తలు, నాయకులతో కలిసి డివిజన్లోని రాజ్ మహల్ లా, రామ్ కోటి, నజీర్ బాగ్, బోయబస్తి, రామారావు నగర్, రెడ్డి కాలనీలో కార్పొరేటర్ కరపత్రాలను అందజేస్తూ.. చేతి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు ఎంతో హుషారుగా గడపగడపకు వెళ్లి హస్తం గుర్తును చూపిస్తూ అక్కా, చెల్లి, పిన్ని అంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మాట్లాడుతూ... దానం నాగేందర్ ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపించిన విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. డివిజన్లోని ప్రజలకు ఎప్పుడు ఏ అవసరము వచ్చిన నేనున్నానంటూ అండగా నిలిచిన నాయకుడు నాగేందర్ అన్నారు. డివిజన్లో అభివృాఎద్ధి శరవేగంతో జరగాలంటే ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ గలవాలని విజ్ఞప్తి చేశారు. దానం నాగేందర్ మన ప్రాణమని.. సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా హిమాయత్ నగర్ నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. దానం గెలుపుతోనే నగరంలో కాంగ్రెస్కు పూర్వవైభవం వస్తుందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉప్పెనల తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో, మూడు రంగుల జెండాలతో వీధులన్నీ కాంగ్రెస్ మయం అయ్యాయి. నాయకులు కార్యకర్తలు కొత్త పాత లేకుండా కలిసిపోయి ఐక్యమత్యంగా ప్రచారం నిర్వహించారు. వీరందరినీ సమన్వయం చేస్తూ కార్పొరేటర్ దంపతులు ప్రచారాన్ని ఉషారుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు బూతు స్థాయి నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎన్ని జనరేషన్స్ మారినా హెచ్ఐవి పై ఇప్పటికీ ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. ఎంత చదువులు చదివినా వారిని పక్కన పెడుతోంది సమాజం. అందుకే సొసైటీలో ఉన్న ఇలాంటి అపోహలను తొలగించేందుకు నిరంతరం కృాఎషి చేస్తోంది హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్. దీనిలో భాగంగానే ఇవాళ డిజైర్ సొసైటీలో ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సాయంతో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించింది. సంగారెడ్డి, సదాశివపేట, మెదక్,రంగారెడ్డి, మేడ్చల్, నీలోఫర్ ఏరియాల నుండి వచ్చిన దాదావు 200 మంది హెచ్ఐవి భాదితుల కోసం 25 రకాల మిల్లెట్స్ తో కూడిన న్యూట్రిషన్ కిట్స్, స్కూల్ బాగ్స్ , స్టేషనరీ కిట్స్ ఇచ్చింది, ఆడపిల్లలకు(ఇన్నర్ వేర్స్,సానిటరీ నాప్కిన్స్,డేటాల్ సోప్స్, మిల్లెట్ మిక్స్ తో కూడిన హైజీన్ కిట్స్ ను కానుకగా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎపిక్ టీమ్ సభ్యులు లక్ష్మి , జై ,కిషోర్ పాల్గొన్నారు. బాధితులకు మేము ఉన్నామనే భరోసా ఇచ్చారు. ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం సరిగా లేకపోవడం వలన బలహీన పడుతున్నారని తద్వారా మరణం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అందుకే ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.



కాప్రా మేజర్ న్యూస్ : తమ స్థలంలో అర్చ్ నిర్మించుకుంటే కాప్రా సర్కిల్ మున్సిపల్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం నోటీసులు ఇవ్వకుండ ఏకపక్షంగా కూల్చివేసిన కాప్రా సర్కిల్ జీహెచ్ఎంసి అధికారులపై తాము కోర్టుకు వెలుతామని స్థల యాజమానులు తాళ్ల కిష్టమ్మ కాలనీ అధ్యక్షుడు తాళ్ల అజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. . శనివారం కుషాయిగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుషాయిగూడలో సర్వేనెంబర్ 259, 261,263,265 మాతాతకు చెందిన ఏడు ఎకరాల ముప్పాయి ఐదు గుంటల స్థలం ఉందని ఈస్థలంకు 2015లో తాళ్ల కిష్టమ్మ కాలనీగా రిజిస్టర్ చేశామని అందుకు సంభదించి అర్చ్ నిర్మాణం కోసం దరకాస్తు చేసుకోగా అధికారులు తిరస్కరించారని తెలిపారు. వెంటనే తాము హైకోర్టుకు వెల్లి అర్చ్ నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని కోరగా హైకోర్టు న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారని. తెలిపారు. గత నాలుగు నెలలుగా కాప్రా సర్కిల్ అధికారులు అనుమతి ఇవ్వక రద్దు చేయాక కాలయాపన చేశారని ఇ విషయమై పలుమార్లు అధికారులును వివరణ కోరిన స్పందిచకపోవడంతో మున్సిపల్ చట్టం ప్రకారం నెల రోజులలో అనుమతి ఇవ్వకపోతే డిమ్డ్ పర్మిషన్ వస్తుందని వారు తెలిపారు. అట్టి పర్మిషన్ తో తమ స్థలంలో నిర్మించుకుంటున్న అర్చ్ను అధికారులు కూల్చివేశారని వారిపై కోర్టుకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో తాళ్ల ఆనంద్ గౌడ్, గిరిధర్ గౌడ్, మృాఎత్యుంజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అన్యాయానికి రిజర్వేషన్ పార్లమెంట్ సీట్లలో ఒక్క సీటు కేటాయించకపోవడానికి నిరసిస్తూ గౌరవ శ్రీ మందకృాఎష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు ధర్నా చౌక్ లో మహాధర్న కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఖైరతాబాద్ నియోజకవర్గం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు వెళ్లడం జరిగింది

## ప్రాణాలను కాపాడే వైద్యుడు దేవుడుతో సమానం : పట్నం సునీత మహేందర్ రెడ్డి





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వైద్య వృాఎత్తి ఎంతో పవిత్రమైనదని వైద్యుడ్ని దైవంతో పోలుస్తూ వైద్యో నారాయణో హరి అని మన పెద్దవాళ్లు ఎప్పుడో చెప్పారని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ప్రాణం పోయే పరిస్థితుల్లో కూడా ప్రాణాన్ని నిలబెట్టే వైద్యులు నిజంగానే మరో దేవుడితో సమానం అన్నారు. కరోనా పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను లెక్కచేయక రోగులకు వైద్యం అందించడం గొప్ప విషయ అని అన్నారు. కూకట్ పల్లి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ విత్ డాక్టర్స్ పేరుతో డాక్టర్ విన్నకోట శ్రీ ప్రకాష్ సారథ్యంలో మైక్రో కేర్ ఈఎన్ టీ రీసెర్చ్ యూనిట్ ఆధ్వర్యం లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పట్నం సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్బులకంటే సేవే ముఖ్యమనుకునే.. డాక్టర్లకు సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు.డాక్టర్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ లీడర్స్ తో డాక్టర్స్ పరిచయ వేదిక ద్వారా ప్రజలకు జరిగే మేలు గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డాక్టర్స్ అసోసియేషన్ కు 1500 గజాల స్థలాన్ని కేటాయించినట్లయితే అక్కడ భవనం నిర్మించి 24 గంటలు పేద ప్రజలకు వైద్య సేవలు చేయనున్నట్టు అసోసియేషన్ ప్రతినిధులు సునీతకు వినతి పత్రం అందజేశారు. దీనిపైన సానుకూలంగా స్పందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తల్లి ప్రాణం పోస్తే వైద్యుడు ప్రాణం నిలబెడతాడని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ లో ఒకే రోడ్లో అన్ని వ్యాధులకు చికిత్స చేసేలా హాస్పిటల్స్ ఉండడం అన్ని వైద్య సేవలు ఒకే దగ్గర లభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన డాక్టర్ విన్నకోట శ్రీ ప్రకాష్ ని ప్రస్తావిస్తూ లీడర్ లతో కలసి డాక్టర్లు సమాజ సేవలనే దృాఎక్పథాన్ని అభినందించారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ దేవుడి తర్వాత స్థానం ప్రాణాలు నిలిపి వైద్యుడి దే అన్నారు. వైద్యులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అసోసియేషన్ కి సంబంధించి ఏ సమస్య ఉన్న పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు. విద్యాధి కురాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే పట్నం సునీతను గెల్పించాలని కోరారు. సమావేశంలో డాక్టర్లు సంపత్ రావు , డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ సంపత్ రావు,డాక్టర్ రవి కృాఎష్ణ , గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమైంది : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :ఆరు గ్యారెంటీలలో 5 హామీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం శేరిలింగంపల్లి నియోజకవరం మాదాపూర్ డివిజన్‌లో పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ,పలు కాలనీలలో బీఆర్ఎస్ నేతలతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం(నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏం చేశామో చెప్పి ప్రజలను ఓట్లు అడిగే ధైర్యం తమకు ఉందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు అలా చెప్పగలరా ? అని ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృాఎద్ధి చెందాయని వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కాసాని జ్ఞానేశ్వర్ కు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే చేవెళ్లలో గులాబీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ముదిరాజులను బిసి (ఏ) లో చేర్చి మా భవిష్యత్తును నాశనం చేయొద్దు



### తెలంగాణ రజక సంఘాల నేతల విజ్ఞప్తి

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమావేశాల్లో బీసీ (డీ)లో ఉన్న ముదిరాజులను బీసీ(ఏ)లో చేర్చుతానని అంటున్న ప్రకటనలను తెలంగాణ రజక సంఘం, బీసీ( ఏ) కులాల పరిరక్షణ సమితి తరువున తీవ్రంగా ఖండిస్తున్నామని నేతలు అన్నారు. శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వూసల సంపత్, బీసీ (ఏ) కులాల పరిరక్షణ సమితి అధ్యక్షులు నరహరి, గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ భాగయ్య లు మాట్లాడారు.. తాము బిక్షాటన, సేవ లను వృాఎత్తులుగా చేసుకొని సంచార జాతులుగా బ్రతుకుతున్నామని అన్నారు. బీసీ (ఏ )లో ఉన్న 57 కులాల ప్రజలు భవిష్యత్తును నాశనం చేసేలా ముదిరాజులను తమతో కలపవద్దని ఆవేదన చెందారు. ఇప్పటికే ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థితిలో ఉన్నారని చెప్పారు.వారు బీసీ ఏ ,లో చేరితే వెనకబాటుగా ఉన్న తమ హక్కులన్నింటినీ వారికే చెందుతాయని అన్నారు. అనంతరామన్ కమిటీ డిమాండ్ల ఆధారంగా జరిగిన బిసిల వర్గీకరణలో మార్పులు చేపట్టితే, వెనుకబడిన అన్ని కులాల రిజర్వేషన్లు, హక్కులు తలకిందులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాజకీయాల కోసం రిజర్వేషన్లను మార్చితే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సుప్రీంకోర్టులో ముదిరాజులు బీసీ ఏ , కులాల మధ్య నడుస్తున్న కేసు పెండింగ్లో ఉండగా, నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్ళీ అదే ప్రకటన చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల పక్షాన నిలిచి తమకు అన్యాయం చేయాలని వూనుకుంటే సుప్రీంకోర్టు మొట్టికాయ వేసిన సంగతి రేవంత్ గుర్తించాలని అన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజుల పట్ల ,తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే త్వరలో తాము మహానగరంలో చేపట్టబోయే కులవృాఎత్తుల మహా ప్రదర్శనను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. చివరగా చాకలి ఐలమ్మ ముని మామరాలు శ్వేతను కుల సంఘాల నేతలు ఘనంగా సత్కరించి ఐలమ్మ పోరాటాలు స్ఫూర్తిగా, తమ పోరాటాలు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రజక సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల నరసింహులు, చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత ,తెలంగాణ రజక ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అంజన్న, వాల్మీకి విద్యా ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఎన్ గోపాల్ ,గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, రజక బిజినెస్ సెల్ కన్వీనర్ పుట్టగౌడుగుల నరసింహులు, అడ్వకేట్ బాలరాజు, రామచందర్, రిటైర్డ్ ఉద్యోగి బోయ రాము, సాంబమూర్తి, శంకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా పార్క్, ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ నందు వాకర్స్ సభ్యులను కలసి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. దేశంలోనే అత్యధిక పార్కులు ఎల్బీనగర్ పరిధిలోనే ఉన్నాయని గుర్తు చేశారు. నియోజకవర్గం పరిదిలో రెండు స్విమ్మింగ్ పూల్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పలువురు వాకర్స్ స్విమ్మింగ్ పూల్స్ అందుబాటులో లేవని తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర వెంకట్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి స్విమ్మింగ్ పూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలుచేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, మదుగౌడ్, నర్సింహ్మారెడ్డి, లతా ఆనంద్‌రాజ్, చాపల శ్రీనివాస్‌యాదవ్, అభినవ్, సాంబశివరావు, చంద్రశేఖర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతమైన పాలనకు మోడీనే గెలిపించాలి : మాజీ మేయర్ కార్తీక రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సమర్ధవంతమైన పరిపాలన కోసం తిరిగి మరొకసారి నరేంద్రమోడీకి పట్టం కట్టాలని మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వం సంక్షేమాన్ని అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే లోకసభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కొనసాగాలంటే మరోసారి సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో మే 13న జరిగే ఓటింగ్‌లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అమరేందర్ రెడ్డి, లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు రామ్ వర్మ, అనిత, అనూష, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## చేవెళ్లలో బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలతో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లి చేవెళ్లే బిఆర్ఎస్ భ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపిద్దామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్, బృందావనం కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయ లేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని...గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్మెట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

## చేవెళ్ల పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నోటు మాటున ఓటెయ్యకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు అనే నినాదంతో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సంఘం తనకు హెల్మెట్ గుర్తును కేటాయించిందని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్య భీమ, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, అధునాతన గ్రామాల అభివృద్ధి అనే ముఖ్యమైన భరోసతో ఈ ఎన్నికల్లో ప్రజలకు ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశానని, ప్రజలు తనకు వేయిపైగా ఓట్ల వేసి ఐదో స్థానంలో నిలిపినట్లు వెల్లడించారు. వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. ఎటువంటి వనరులు లేని చిన్న చిన్న దేశాలు సైతం అభివృద్ధి చెందుతున్నా అన్ని వనరులు, టెక్నాలజీ ఉన్నా భారత దేశం అభివృద్ధి చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తిరీత్యా సివిల్ ఇంజనీర్ అయిన తాను ఎన్నో దేశాలు తిరిగానని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని



దగ్గరగా గమనించానని అన్నారు. శక్తి వంతమైన వ్యవస్థ భారత్ లో ఉందని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే విషయంపై తాను లోతుగా పరిశోధించినట్లు తెలిపారు. తనను గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సురేష్, సివిల్ ఇంజనీర్ అరుణ్ పాల్గొన్నారు.

## జూన్ 18, 19వ తేదీలలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ సమావేశం

### - దేశ, విదేశాల నుంచి ప్లానర్స్ రాక - టీసీఈఐ అవార్డుల ఈవెంట్ కూడా..



హైదరాబాద్, మే 2024: భారత్‌లో అతిపెద్ద ప్రాంతీయ ఈవెంట్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ అయిన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్, ఏడో టీసీఈఐ అవార్డుల ఈవెంట్లు జూన్ 18,19వ తేదీలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హెడ్ టీజీ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు కొండాపూర్‌లోని మాయా కన్వెన్షన్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వివాహ పరిశ్రమలోని నిపుణులను ఇది ఒకచోట చేర్చుతుందన్నారు. ఈ ఈవెంట్ ద్వారా వివాహాలకు దక్షిణాది నుంచి ముఖ్యమైన సహకారం, జ్ఞానం, వేదికను అందించడం లక్ష్యమన్నారు.భారతీయ వివాహ వ్యవస్థలోని వివిధ అంశాలపై జ్ఞాన యుక్తమైన సెషన్లు ఉంటాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ వక్తలు ఈ సమావేశానికి హాజరు కానున్నారని తెలిపారు. డెలిగేట్‌లు జ్ఞాన మార్పిడి చేసుకోవడానికి ఇదొక వేదుకున్నారు. ఈ కన్వెన్షన్ కోసం దేశ, విదేశాలలో ఉన్న ఇరవై పైగా వెడ్డింగ్ ప్లానర్‌లు, వెడ్డింగ్ డిజైనర్లు, వెడ్డింగ్ స్టైలిస్ట్‌లు, డెకరేటర్‌లు, ఈవెంట్ మేనేజర్‌లు, ఈవెంట్ ఇండస్ట్రీలోని ఇతర క్రాఫ్ట్‌లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ ఈవెంట్‌కు ఆస్ట్రేలియాలోని జాన్ ఇమ్మాన్యుయేల్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులు హాజరవుతారన్నారు. టెడ్డీ ఇమ్మాన్యుయేల్ (ఫిలిప్పీన్స్), మైఖేల్ రూయిజ్ (ఫిలిప్పీన్స్), నికోలస్ (రోని ఫ్లవర్స్) (ఫ్రాన్స్), బ్రయాన్ (ఘనా, ఆఫ్రికా) తదితరులతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం దేశ, విదేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులకు స్వాగతం పలుకుతుందన్నారు. 'ఈవెంట్ బజార్'గా పిలువబడే ఎక్స్‌పోలో 60 పైగా స్టాల్స్‌తో గ్రాండ్ డిస్‌ప్లే ఉంటుందన్నారు. ఈవెంట్ పరిశ్రమలో ఉన్న విభిన్న ఉత్పత్తులు, సేవలు, అత్యాధునిక ట్రెండ్‌లను ప్రదర్శిస్తుందని చెప్పారు. ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, ఈవెంట్ సేఫ్టీ, టెక్నాలజీ పాత్ర తదితర కీలక అంశాలపై సమాంతర సెషన్‌లు కలవన్నారు. బిజినెస్ నెట్‌వర్కింగ్ లాంజ్‌లు కూడా ఉంటాయన్నారు. దేశంలోని అగ్రశ్రేణి హాస్పిటాలిటీ క్యాటరింగ్ కంపెనీలచే భోజనాలు అందించ బడతాయన్నారు. వినోద్ ప్రదర్శనలు కూడా కలవన్నారు.

టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డులుఈ వేడుకలలో భాగంగా టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డుల ఏడో ఎడిషన్ 19 జూన్ 2024న సాయంత్రం ఐదు గంటల నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా రెండు కేటగిరీలలో అవార్డులు ఉన్నాయన్నారు. పర్ల్ ఆఫ్ హైదరాబాద్ ఈ అవార్డు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక అసాధారణమైన ఈవెంట్ లేదా అచీవర్‌కు ఇవ్వనున్నట్లు చెప్పారు. జెమ్ ఆఫ్ ఇండియా అవార్డు భారతదేశంలోని ఏదైనా ప్రాంతంలో నిర్వహించిన లేదా ప్రదర్శించిన అసాధారణ ఈవెంట్ లేదా అచీవర్‌కు అందించనున్నామని తెలిపారు. 'జాడే ఆఫ్ ఇండియా' ఈవెంట్ ఇండస్ట్రీలో పదిహేను ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నామన్నారు. 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' ఈవెంట్ ఇండస్ట్రీలో ముప్పై ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నామన్నారు. 'కోహ్-ఇ-నూర్ ఆఫ్ ఇండియా' హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు, ప్రశంసలు తెచ్చిన ఈవెంట్‌కు ఈవెంట్ మేనేజర్ లేదా కంపెనీకి అత్యున్నత గౌరవం ఇవ్వనున్నామన్నారు. ఈ సమావేశంలో టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, కోశాధికారి ఎండీ తౌఫిక్ ఖాన్, ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 కన్వీనర్ సాయి శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 కన్వీనర్ రామ్ కే ముప్పన, కో-కన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, సుధాకర్, యారబడి, డాక్టర్ సౌరభ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కేవీఆర్ గెలుపు పక్కా కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఈ సారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి బీజేపీ అభ్యర్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు ఖాయమన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శనివారం ఆమె రాజేందర్నగర్ నియోజకవర్గంలోని నార్సింగి లో గల రాజ పుష్ప, ఫ్రంట్ లైన్, బీఆర్సీ రెసిడెన్సీల్లో నిర్వహించిన గేటేడ్ కమ్యూనిటీ మీటింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని మరోసారి పార్లమెంట్ కు పంపాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సారి ఆయనను రెండు లక్షల మెజార్టీ రాబోతోందని సంగీతా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మే 13న ప్రతీ ఒక్కరూ తరలి వచ్చి పోలింగ్ లో పాల్గొనాలని ఆమె కోరారు. దేశాభివృద్ధికి ఎంతో పాటుపడుతున్న నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయడంలో ప్రజలంతా కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశాన్ని అగ్రరాజ్యంగా తీర్చిదిద్దేందుకే భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ పేరుతో ప్రజలందరి మద్దతు కోరుతోందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేందర్నగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీకేఆర్ కాలేజీ ఫెస్ట్‌లో సింగర్ కార్తీక్ లైవ్ ఇన్ కన్సార్ట్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని మీర్ పేట లో గల టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాల 22వ వార్షిక దినోత్సవ వేడుకను పురస్కరించుకుని క్యాంపస్ షిఙ్నే 2024 - టీకేఆర్ కాలేజ్ ఫెస్ట్ లో ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ కార్తీక్ లైవ్ ఇన్ కాన్సర్ట్ జరిగింది.. ఇందులో భాగంగా విద్యార్థులతో క్యాంపస్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కార్తీక్ తన ప్రసిద్ధ పాటలైన తెలుగు పాటలతో ఈ మ్యూజికల్ నైట్ ను ప్రారంభిస్తూ తన పాటలతో వీక్షకులను ఉర్రూతలూగించారు. కార్తీక్ పాటకు విద్యార్థులు స్వరం కలువుతూ, డాన్స్ తో సరగదా ఎంజాయ్ చేశారు. ఆయన స్వర రాగ సంగీత పాటలతో యువత మదిని దోచారు. కార్తీక్ తన హిట్టైన తెలుగు కొన్ని పాటలను పాటలతో అలరిస్తూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ జోశ్ ని నింపారు. తన మ్యాజికల్ గాత్రం తో వీక్షక విద్యార్థుల హృదయాలను దోచుకున్నాడు. కాలేజ్ ఫెస్ట్ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని మొదటి రోజు త్యోహార్ (సాంప్రదాయ రోజు) వంటి కరిక్యులర్, కో-కరిక్యులర్ కార్యక్రమా లతో జరుగుతున్నాయని, ఇందులో భాగంగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను సూచించే సాంప్రదాయ భారతీయ దుస్తులు ధరించి రెండవ రోజు లైవ్ ఇన్ కన్సర్టతో పాటు మూడవ రోజురక్షణ మంత్రిత్వ శాఖ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా మరియు అతనితోపాటు రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ అనిత రెడ్డి పాల్గొన్నారు మూడు రోజులు పాటు ఫెస్ట్ జరుపుకుంటున్నారని కళాశాల కార్యదర్శి హరినాథ్ రెడ్డి తెలిపారు. అంతకు ముందుకు గాయకుడు కార్తీక్, టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి, కోశాధికారి అమర్నాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## కొండాకే ప్రజల ఆశీర్వాదం - సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రజలందరి ఆశీర్వాదం ఉందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్, సయ్యద్ నగర్ లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మీ 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. అని వర్గాలకు ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని ఆమె చెప్పారు. తమ భవిష్యత్తు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని కావాలని వారు భావిస్తున్నారని కొండా సంగీతా రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోనికి ప్రవేశించడంతో ఉత్సాహాన్ని నింపిన టిమ్ హార్టన్స్

## ప్రపంచ అభిరుచి సంప్రదాయాల కలయికను వేడుక చేసుకోడానికి 30వ స్టోర్ ప్రారంభం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎంతో ప్రియమైన కాఫీ చెయిన్ అయిన టిమ్ హార్టన్స్ తన సరికొత్త లొకేషన్‌తో హైదరాబాద్‌లోకి ప్రవేశించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రవేశాన్ని ప్రకటించడం పట్ల సంస్థ ఆనందంగా ఉంది. ఇది భారతదేశంలో టిమ్ హార్టన్స్ బ్రాండ్‌కు సంబంధించి 30 స్టోర్ల ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఎందుకంటే ఇది దాని విస్తరణను కొనసాగిస్తోంది. తన ప్రసిద్ధ కాఫీ, రుచికరమైన ట్రీట్లను భారతీయ మార్కెట్‌కు తీసుకువస్తోంది.

హైటెక్ సిటీ నడిబొడ్డున ఉన్న ఇనార్బిట్ మాల్లో సరికొత్త స్టోర్‌ను ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని టిమ్ హార్టన్స్ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తుంది. ఇక్కడ అతిథులు తాజాగా తయారుచేసిన కాఫీ, రుచికరమైన ఛీజ్ మెల్ట్స్ పియాడినాస్ వంటి ఆర్డర్ ఫుడ్ ఆప్షన్లతో పాటు సువాసనగల వేసవి కూలర్ల శ్రేణిలో మునిగిపోతారు. స్థానిక సుసంపన్న కళాత్మకతతో పొందిన డ్రాయింగ్ స్ఫూర్తితో ప్రసిద్ధ చెరియాల్ స్క్రోల్ పెయింటింగ్‌లను గుర్తుకు తెచ్చే ప్రత్యేకమైన నిర్మాణ అంశాలు ఇక్కడ ఉన్నాయి. ఈ జటిలమైన డిజైన్లు తెలంగాణకు చెందిన సంక్లిష్ట మూలాంశాలను ప్రతిబింబిస్తాయి, ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక వారసత్వంలో మునిగిపోయేలా వినియోగదారులను ఆహ్వానిస్తాయి.

ఈ సందర్భంగా టిమ్ హార్టన్స్ ఇండియా సీఈఓ తరుణ్ జైన్ ఉత్సాహాన్ని జోడించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ గొప్ప వారసత్వం, వెచ్చని ఆతిథ్యం మా బ్రాండ్ విలువలతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. ఈ నగరం యొక్క వివేచనాత్మక రుచుల ప్రియులకు మా సిగ్నేచర్ బ్లెండ్స్, రుచికరమైన ట్రీట్స్‌ను పరిచయం చేసేందుకు మేం సంతోషిస్తున్నాం. హైదరాబాద్‌లో మా తలుపుల గుండా నడిచే ప్రతి అతిథితో చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించేందుకు, శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడానికి మేం ఎదురు చూస్తున్నాం అని అన్నారు. ఆధునికతతో సంప్రదాయాన్ని మిళితం చేసే నగరంగా హైదరాబాద్ ఖ్యాతిని ఆలింగనం చేసుకుంటూ, ఈ స్టోర్ మే 3వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటలకు సైబరాబాద్‌లోని ఇనార్బిట్‌మాల్‌లో వినియోగదారులకు తలుపులు తెరుస్తుంది. మేము మీకు హైదరాబాద్‌లోని హృదయపూర్వకంగా మా సరికొత్త గమ్యస్థానానికి స్వాగతం పలుకు తున్నప్పుడు టిమ్ హార్టన్స్ మాయాజాలాన్ని అనుభవించండి.

ఎ గురించి:

2022 ఆగస్టులో భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. తన రిటైల్ ఉనికిని విస్తరించింది. భారతీయ వినియోగదారుల హృదయాలను గెలుచుకుంది. ఎ ఇండియా కార్యకలాపాలను భారతీయ సంస్థ ఏజీ కెఫె ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. ఈ సంస్థ దుబాయ్, సింగపూర్‌లో ఉన్న భారతీయ సంతతికి చెందిన సీనియర్ వ్యాపార





ప్రముఖులచే నిర్వహించబడే కంపెనీల సహ-యాజమాన్యం. ప్రారంభించినప్పటి నుండి, టిమ్ హార్టన్స్ బ్రాండ్ త్వరగా స్థానిక ప్రాంతాలలో ప్రియమైన స్థానిక ప్రదేశంగా స్థిరపడింది. దిల్లీ ఎన్సీఆర్, పంజాబ్, ముంబై, బెంగళూరు, పుణెలలో ప్రజాదరణ పొందింది. కేవలం 100% ప్రీమియమ్ అరబికా కాఫీ గింజలను ఎంచుకోవడంలో గొప్పగా గర్వపడు తుంది. విశ్వసనీయమైన కస్టమర్లను సుస్థిరంగా ఆకర్షించే ప్రత్యేకమైన, తిరుగులేని రుచి, సువాసనను కచ్చితంగా అందించడానికి వీలుగా ప్రతి కప్పి సిద్ధం చేస్తోంది. సంస్థ మెనూలో ప్రసిద్ధ ఫ్రెంచ్ వెనీలా, రుచికరమైన చీజ్ మెల్ట్ శాండ్‌విచ్‌లు వంటి అనేక రకాల కాఫీ ఎంపికలు ఉన్నాయి. సంస్థ అసాధారణమైన కాఫీ ఎంపికతో పాటు, తాజా ట్రీట్లతో వేడుక చేసుకుంటారు. ఇందులో రుచికరమైన డోనట్స్, బైట్ సైజ్డ్ టింబిట్స్ ఉన్నాయి. ప్రస్తుతం, టిమ్ హార్టన్స్ భారతదేశంలో 30 రెస్టారెంట్లను నిర్వహిస్తోంది.

# ‘ఆందోళన వద్దు , అంతిమ విజయం గవర సామాజిక వర్గానిదే’-ఆళ్ల రామకృష్ణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : బీసీ జాబితా నుండి తొలగించిన 27కులాలను తిరిగి జాబితాలో కలిపేందుకు సంబంధించిన కేసు ను సుప్రీంకోర్టుకు వేసవి సెలవుల అనంతరంజూలై10కి వాయిదా వేసారని ఆళ్ల రామకృష్ణ తెలిపారు. పలు పోటీపరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లైచేసిన విద్యార్థులు నిరుద్యోగ యువత ఈ నిర్ణయంతో తీవ్ర నష్టానికి గురయ్యేప్రమాదం ఉందని ఆళ్ల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. తాను న్యూఢిల్లీలోనే ఉంటూ ఈ కేసువాయిదాలను హాజరవుతూ నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆళ్ల తెలిపారు. పదేళ్ళుగా చేస్తున్న న్యాయపోరాటం వేసవి సెలవలకు ముందే విజయవంతం అవుతుందని తాను ఆశించానని ఆళ్ళతెలిపారు. గవర సామాజిక వర్గం ఆందోళన చెందవద్దని , అంతిమ విజయం తమదేనని ఆళ్లరామకృష్ణ పేర్కొన్నారు.

# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ కాలనీలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమక్షంలో సీనియర్ నాయకుడు పాండుగౌడ్ ఆధ్వర్యంలో కమలమ్మ కాలనీకి చెందిన పలువురు కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# జంటనగరంలో బిఆర్ఎస్ విజయం ఖాయం



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ప్రజా రంజకమైన పరిపాలనను అందించడంలో విఫలమైన భాజపా, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలను ప్రశ్నించేందుకు బీ.ఆర్.ఎస్.కు పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీ.ఆర్.ఎస్. అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని బాపూజీ నగర్, పార్సిగుట్ట, ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ శనివారం విస్తృఎతంగా పాదయాత్ర నిర్వహించారు. ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్, మాజీ ఎం ఎల్ ఏ విష్ణువర్ధన్ రెడ్డి, యువ నేతలు ముఠా జైసింహ, రామేశ్వర్ గౌడ్ లతో పాటు నేతలతో కలిసి పద్మారావు పర్యటన కు స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. వివిధ బస్తీలు, కాలనీల వాసులు స్వచందంగా తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వం వివిధ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారని, వాటి అమలును విస్మరించారని విమర్శించారు. భాజపా నాయకులు మతతత్వ రాజకీయాలతో ప్రజలను విభజిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ రెండు పార్టీలను ఎన్నికల్లో తిప్పికొట్టాలని, తనను సికింద్రాబాద్ ఎం పీ గ గెలిపిస్తే ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ జంటనగరాల్లో బీ.ఆర్.ఎస్. విజయం ఖాయం అని అన్నారు.



# ఉప్పల్‌లో జరగబోయే కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

## మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి




సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: .మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో ఉన్న భద్రయ్య గార్డెన్స్ లో ఆదివారం జరగబోయే కేటీఆర్ రోడ్ షో సభను విజయవంతం చేయాలని, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని బూత్ ఇన్చార్జిల,ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో పాటు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ జంగిర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,మనం గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి కూర్చున్నాడు. మల్కాజిగిరి పార్లమెంట్ ను పట్టించుకున్న పాపాన పోలేదు.,ప్రజలారా..ఆలోచించండి.

ఆరు గ్యారంటీలని ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి అని అన్నారు. కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు కూడా లేదు, ప్రజలారా.. ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరి ని అభివృఎద్ధి చేసి చూపిస్తా. మీ అందరికీ



అందుబాటులో ఉంటా.. కారు గుర్తుకు ఓటేద్దాం అభివృఎద్ధి చేసుకుందాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,.మాజీ కౌన్సిలర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భరతమాతకు సేవ చేసే అరుదైన అవకాశం

-సివిల్స్ ర్యాంకర్లకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన -మీరంతా సద్వినియోగం చేసుకోవాలి

-కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ర్యాంకర్లకు సన్మానం






హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భరతమాత కు సేవ చేసే అరుదైన అవకాశం సివిల్ సర్వీస్ ర్యాంకర్లకు మాత్రమే లభిస్తుందని,దాన్ని వాళ్లు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్యనాయుడు సూచించారు. కృాఎష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ శిక్షణతో సివిల్స్ ర్యాంకులు సాధించిన 35 మందిని వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని దసపల్లా హోటల్లో శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా దూరదర్శన్ మాజీ అదనపు డీజీ డాక్టర్ ఆర్.ఎ. పద్మనాభరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ముందుగా ర్యాంకర్లందరికీ హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీ ఈ పయనం మీ జీవితాల్నే కాదు.. ఈ దేశాన్నే మారుస్తుంది. సమాజం, ప్రజలు, దేశం అన్నింటిలో పరివర్తన తీసుకొస్తుంది అన్నారు. 1947లో మొదటి కేంద్ర మంత్రి,ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఒక మాట చెప్పేవారు. సివిల్ సర్వీసు అధికారులు స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా అన్నారు. హామీలు ఇవ్వడం మంచిదే, కానీ వాటిని ప్రజలకు అందించడం అత్యద్భుతం. మీది కేవలం ఉద్యోగం కాదు.. భరతమాతకు సేవ చేసే అరుదైన అవకాశం. మీరు మొదటి అడుగు వేస్తున్నారు.సమాజానికి సేవ చేయడమే అత్యున్నతం,కుల,మత, లింగపరమైన విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ భారతీయులే. ఇక్కడ వేర్వేరు మతాలు, సంస్కృాఎతులు,భాషలు, దేవుళ్లు ఉండొచ్చు అని తెలిపారు. అయినా మనమంతా భారతీయులమేనని గుర్తుంచుకోవాలి. మీ నిబద్ధతే మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. మీపై ఎన్నో ఒత్తిడులుంటాయి. రాజకీయ బాస్లు ఉంటారు. కానీ మీకు అసలైన బాస్ ఎవరంటే దేశ ప్రజలే. అసలైన (భగవద్గీత, బైబిల్ లేదా ఖురాన్) ...భారత రాజ్యాంగమేనని గుర్తుంచుకోవాలి. మీ మనస్సాక్షికే కట్టుబడి ఉండాలి. నిజాయతీతో ఉండాలి. ప్రభుత్వాన్ని మీరే ప్రతిబింబిస్తారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎంలు, ప్రధాని ఎవరైనా ఉండొచ్చు గానీ, సేవలన్నీ అందేది మీ ద్వారా మాత్రమే.అత్యున్నత నైతిక విలువలను పాటించాలి. స్వాతంత్ర్యం తర్వాత అన్ని స్థాయి ల్లో విలువలు కొంత పడిపోతూ వస్తున్నాయి. కానీ ఇప్పటికీ విద్య, వైద్యం,పాలనాయంత్రాంగం మాత్రం అచలంగా ఉన్నాయి. మీకు జన్మనిచ్చిన తల్లి,జన్మభూమి, మాతృాఎభాష, మాతృాఎదేశం.. వీటన్నింటినీ ప్రతి ఒక్కరూ తప్పక గుర్తుంచుకోవాలి. మీరు నిజాయతీపరులైతే అపార గౌరవం లభిస్తుంది. అది మీకు విశ్వాసాన్ని కల్పిస్తుంది. రిఫార్మ్, పెర్ఫార్మ్, అండ్ ట్రాన్స్ఫార్మ్ అంటారు. అడ్డంకులన్నింటినీ తొలగించుకుని ముందుకెళ్లాలని గుర్తుంచుకోండి. ప్రజాసేవ, వారి అభివృాఎద్ధికి మీరు నూరుశాతం కచ్చితంగా పనిచేయాలి.నా యుక్తవయసు నుంచి అన్యాయా లకు వ్యతిరేకంగా పోరాడాను. మొదట్లో నేను ప్రతిపక్షంలో ఉండేవాడిని. నేను బీజేపీలో చేరినప్పుడు అది ఉత్తరభారతీయుల పార్టీ అని, శాకాహార పార్టీ అని కూడా కొందరు చెప్పారు. కానీ నేను మొదట్లో పూర్తి మాంసాహారిని. ఇప్పుడు శాకాహారిగా మారిపోయాను. మనమంతా మీటింగ్ కోసం వస్తాం గానీ, ఈటింగ్ కోసం కాదని సీనియర్లు చెప్పేవారు.మైకు తీసుకుని సాయంత్రం వాజ్పేయి వస్తున్నారని, అందరూ పెద్దసంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని చెప్పేవాడిని. అలా మైకులో చెప్పే ఒక అబ్బాయి.. ఒక రోజు ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడు అవుతాడని నేను ఏరోజూ ఊహించలేదు. అలా అవకాశాలు అనేవి ఎప్పుడూ చెప్పిరావు. వచ్చినప్పుడు వాటిని అందివుచ్చుకుని వాటి సాయంతో వీలైనంత ఎక్కువ సేవ చేయాలి అని సూచించారు. దూరదర్శన్ మాజీ అదనపు డీజీ డాక్టర్ ఆర్.ఎ. పద్మనాభరావు మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ అనే మూడు దశలూ దేనికదే పూర్తి ప్రత్యేకమని.. వీటన్నింటిలో వరుసగా విజయాలు సాధించి సివిల్స్ ర్యాంకు పొందడం అంటే చిన్న విషయం కాదని చెప్పారు. ర్యాంకులు సాధించి దేశసేవకు సంసిద్ధులైన యువతను తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. వీరిలో విభిన్న నేపథ్యాల వారు ఉన్నారని, కొందరు అత్యంత సామాన్య కుటుంబాల నుంచి వచ్చినవాళ్లయితే మరికొందరు ఉన్నత ఉద్యోగాలను, పెద్ద పెద్ద జీతాలను సైతం వదులుకుని కేవలం సివిల్స్ సాధించాలన్న లక్ష్యంతో వచ్చారని చెప్పారు. 2003లో కేవలం ఇద్దరితో ప్రారంభమైన ఈ అకాడమీ రెండు దశాబ్దాల పయనంలో ఎంతో సాధించిందని, ఇప్పుడు కొన్ని వేల మంది ప్రతి సంవత్సరం ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నారని ప్రశంసించారు.

ఈ అకాడమీ ఇప్పటివరకు దాదావు 2 లక్షల మంది విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేసిం దని అకాడమీ ఛైర్మన్ పి. కృాఎష్ణప్రదీప్, చీఫ్ మెంటార్ డాక్టర్ భవానీ శంకర్ తెలిపారు. 2003లో కేవలం ఇద్దరితో ప్రారంభమైన ఈ అకాడమీలో ఇప్పుడు ప్రతియేటా కొన్ని వేల మంది శిక్షణ పొందుతున్నారన్నారు.

సివిల్స్ సాధించాలన్న కల ఉంటే చాలదు. దానికి సరైన దిశలో సాధన కూడా అవసరం. ఆ సాధన ఎలా ఉండాలన్న విషయంలోనే మేం విద్యార్థుల ను సరైన దారిలో నడిపించే ప్రయత్నం చేస్తాం. అది అందివుచ్చుకుని, తగిన ప్రణాళికతో సిద్ధమయ్యేవారిలో కొందరికి ర్యాంకులు వస్తాయి. ఇందులో మార్గదర్శకత్వం, కృాఎషి, అదృాఎష్టం అన్నీ కలగలిసి ఉంటాయి. మేం ఇంటర్వ్యూ గైడెన్స్ ప్రోగ్రాం (ఐజీపీ)లో 500 మందికి శిక్షణ ఇస్తే వారిలో 153 మంది ర్యాంకులు సాధించారు. కొందరికి వన్ టు వన్ పర్సనల్ సెషన్లు, మరికొందరికి యూపీఎస్సీ బోర్డు రిటైర్డ్ సభ్యులతో మాక్ ఇంటర్వ్యూలు కూడా నిర్వహించాం. దీనివల్ల చాలామంది సత్ఫలితాలు సాధించారు. హైదరాబాద్లోని అశోక్నగర్, శంషాబాద్తో పాటు రాజమండ్ర, ఢిల్లీలలో బ్రాంచిలు ఉన్నాయి. శంషాబాద్లో రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాము. ఎలాంటి అర్హత ఉన్నవారైతే సివిల్స్ కోచింగ్ తీసుకోవచ్చు అనేదానికి ఎలాంటి పరిమితి లేదు. 2016లో పదో ర్యాంకు పొందిన రోణంకి గోపాలకృాఎష్ణ పదోతరగతి తర్వాత డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో డిగ్రీ చేసి ఆ తర్వాత ర్యాంకు సాధించారు. ప్రిలిమ్స్ ఫెయిల్ అయినవాళ్లకు పాంచజన్య లాంగ్ టెర్మ్, మెయిన్స్ ఫెయిల్ అయినవాళ్లకు అప్ స్కేల్, ప్రిలిమ్స్ కంటే ముందు చివరి 3 నెలలు ర్యాపిడ్ రిగరస్ రివిజన్ (ఆర్ఆర్ఆర్)తో కూడిన మిషన్ యోధన్, ప్రిలిమ్స్ క్లియర్ చేసి, మెయిన్స్ కు వెళ్లేవారికి ప్రత్యేకంగా యూపీఎస్సీ మెయిన్స్ 4ఎఎం బ్యాచ్ లాంటి పలు రకాల శిక్షణలు మా సంస్థలో ఇస్తున్నాం. టీఎస్పీఎస్సీకి ఈ రెండేళ్లలోనే 10వేల మంది శిక్షణ పొందారు. యూపీఎస్సీ శిక్షణ అంటే ఢిల్లీ మాత్రమే అనే భావనను మేం దూరం చేయగలిగాం అని వివరించారు.

## బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు అభివృద్ధి చేసేందుకు ఒక అవకాశం ఇవ్వండి....

నవాబ్ పేట్ ,మేజర్ న్యూస్ (మే 04): బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు అభివృాఎద్ధి చేసేందుకు ఒక అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రాత్ర నవాబ్ పేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలు 100 రోజుల లో అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల అమలు హామీను మర్చిపోయారు అన్నారు.కాబట్టి మీరు గమనించి మీరు కారు గుర్తు పైన ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు.

## బడంగ్ పేట్‌లో బిజెపిదే ఆధిక్యం : కొండా



హైదరాబాద్, హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈసారి భారతీయ జనతా పార్టీకి భారీ ఆధిక్యత లభించబోతుందన్నారు ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శనివారం సాయంత్రం అయినా బడంగ్ పేట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. యువకులు మహిళలు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, మరో సారి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృాఎద్ధి కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, పలువురు బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవియంల కమిషనింగ్ పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి : మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ నెల 13 న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కోసం ఈవియంల కమిషనింగ్ పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ అన్నారు. శనివారం మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని లయోలా అకాడమీ జూనియర్ కాలేజిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి కమిషనింగ్ ప్రక్రియను మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ నిశితంగా పరిశీలించారు. అదేవిధంగా కూకట్ పల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జేఎన్టీయులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కొనసాగుతున్న కమిషనింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ యూనిట్లులో అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈవీఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్, రోల్స్ సరిపడా ఉన్నాయా అని ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, కూకట్ పల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్, ఎం ఆర్ ఓ లు పాల్గొన్నారు.